క్లుప్తంగా

ఎల్‌ఓసీ అందజేత



బాధితుడికి ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: శేరి తండాకు చెందిన రమేశ్ అనారోగ్యానికి గురై నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండడంతో వైద్యం కోసం మంజూరైన రూ.2లక్షల ఎల్వోసీ ధృవపత్రాలను బుధవారం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి బాధితుడికి అందజేశారు. కాగా అంతకు ముందు నిజాంపేట్ మండలం బాచేపల్లికి చెందిన అకుంపల్లి గంగమణి రోడ్డు ప్రమాదంలో గాయాలకు గురై హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండడంతో ఎమ్మెల్యే ఆస్పత్రికి వెళ్ళి ఆమెను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని గురించి వైద్యులను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

రైతులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

హత్నూర (సంగారెడ్డి): మంగాపూర్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వరిపొలంలో రైతులు బాస్వరం వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఈఓ ప్రేమ్ రాజు మాట్లాడుతూ పంట సాగులో భాస్వరాన్ని కరిగించే బ్యాక్టీరియా వల్ల పంటకు ఎన్నో రకాలుగా లబ్ధి చేకూరుతుందన్నారు. భూసారం పెరగడం, పంటలో రోగ నిరోధక శక్తి పెంపొందించడం, అధిక దిగుబడి సాధించడానికి బాస్వరం నిరోధించే బ్యాక్టీరియా ఎంతో దోహదపడుతుందన్నారు. రైతులు అధిక దిగుబడులు సాధించడానికి ఎరువులు వ్యవసాయ శాఖ అధికారుల సూచన మేరకు ఉపయోగించాలని తెలిపారు.

ఆర్థిక సాయం

హత్నూర(సంగారెడ్డి): చీక్ మద్దూర్ గ్రామానికి చెందిన కుమ్మరి విజయలక్ష్మి 3200, చాకలి రామవ్వ 3200లకు ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని మంగళవారం డిప్యూటీ తహసీల్దార్ నరేందర్ బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వర్షాకాలం సీజన్లో ఇండ్లు కూలిపోయిన బాధిత కుటుంబీకులను గుర్తించి ఆర్థిక సాయం కోసం ప్రభుత్వానికి నివేదిక సమర్పించడంతో నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



చెక్కులను అందిస్తున్న సునీతారెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): అన్ని వర్గాల కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను హైదరాబాదులోని ఆమె నివాసంలో అందజేశారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు వైద్యం కోసం ప్రభుత్వం ఇస్తున్న సహాయం ఎంతో గొప్పదన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహిపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

నర్సాపూర్: బుధవారం పలు సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కల్గుతుందని మండల ఏఈ రాజ్‌కుమార్ తెలిపారు. నర్సాపూర్ మండలంలోని ఆవంచ, కాగజ్‌మద్దూర్ సబ్ స్టేషన్ల పరిధిలో 18న ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదని చెప్పారు. నస్తిపూర్, హత్నూర, రెడ్డిఖానాపూర్, కొన్యాలలో బుధవారం కరెంట్ సరఫరా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉండదన్నారు. సబ్ స్టేషన్లలో మెయింటనెన్స్ పనులు చేపడుతున్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయాన్ని గమనించాలని కోరారు.

కొనసాగుతున్న ఉత్సవాలు

మునిపల్లి(అందోల్): మండలంలోని చిన్నచల్మెడ గ్రామంలో దుర్గాభవాని ఉత్సవాలు రెండో రోజు కొనసాగాయి. మంగళవారం దుర్గమ్మ ఉత్సవాలు చిన్నచల్మెడ సర్పంచ్ విజయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో జాతర జరిగింది. ఈ కార్యక్రమంలో వీరన్నతో పాటు ఆయా గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



పటాన్‌చెరు: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: ఏ ఒక్కరూ కంటి సమస్యతో బాధపడకూడదన్న సమున్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు ప్రారంభించనున్నారని, గురువారం నుంచి ప్రారంభంకానున్న కంటి వెలుగును విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కంటి వెలుగు ఏర్పాట్లపై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్ని స్థాయిల అధికారులతో ఎమ్మెల్యే జీఎమ్‌ఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మంలో కంటి వెలుగును ప్రారంభిస్తారన్నారు. ఈ సమావేశంలో కంటి వెలుగు నియోజకవర్గ ప్రత్యేక అధికారి డాక్టర్ మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

నారాయణఖేడ్: నారాయణఖేడ్ ఆర్డీఓ కార్యాలయంలో మంగళవారం కంటివెలుగుపై వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎంపీడీఓ వెంకటేశ్వరరెడ్డి, వైద్యాధికారులు పాల్గొన్నారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ డా.శరత్ బుధవారం ప్రారంభం కానున్న కంటి వెలుగు కోసం చేయాల్సిన ఏర్పాట్లు, కంటి పరీక్షలు తదితర అంశాలను సమీక్షించారు. అనంతరం ఆయన తగిన సూచనలు చేశారు.

జిన్నారం(పటాన్‌చెరు): కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని బొల్లారం మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి సూచించారు. జిన్నారంలోని బొల్లారం మున్సిపల్ కార్యాలయంలో ఏఎన్ఎంలు, ఆసుపత్రి సిబ్బంది, అంగన్‌వాడీ వర్కర్‌లకు కంటి వెలుగుపై సన్నాహక సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేంద్రకుమార్ పాల్గొన్నారు.

రాయికోడ్(అందోల్): కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి జగదీష్, ఎంపీడీఓ వెంకటేశంలు సూచించారు. రాయికోడ్‌లోని ఐకేపీ సమావేశ మందిరంలో మంగళవారం కంటి వెలుగుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు కోసం గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. సర్పంచ్ కేధారినాథ్ పాటిల్‌తో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేయాల్సిన ఏర్పాట్లను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీఓ రాజేందర్ పాటిల్, పంచాయతీ కార్యదర్శి గోవింద్ రావ్ సిబ్బంది పాల్గొన్నారు.

జహీరాబాద్: కంటివెలుగును విజయవంతం చేయాలని తహసీల్దార్ స్వామి కోరారు. బుధవారం మండలస్థాయి రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు పరీక్ష కేంద్రాలకు వృద్ధులు, కంటి సమస్యలతో బాధపడే వారికి పరీక్షలు చేయించేలా రేషన్ డీలర్లు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి ప్రభాకర్, రేషన్ డీలర్ల సంఘం జిల్లా కార్యదర్శి సద్రుద్దీన్‌గౌరి, డివిజన్ అధ్యక్షుడు జి.విజేందర్‌రెడ్డి, నాయకులు మచ్చేందర్, జగదీశ్వర్ పాల్గొన్నారు.

సంగారెడ్డి టౌన్ : కంటి వెలుగు విజయవంతం చేయాలని సంగారెడ్డి ఎంపీడీఓ రవీందర్ అన్నారు. మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వారు వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజలు కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



జహీరాబాద్: మాట్లాడుతున్న తహసీల్దార్ స్వామి

ఝరాసంగం(జహీరాబాద్): కంటి వెలుగును విజయవంతం చేయాలని ఎంపీడీఓ సుజాత, మండల వైద్యాధికారి డాక్టర్ రమ్య అన్నారు. మంగళవారం ఝరాసంగం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వారు వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీఓ లక్ష్మయ్య, ఏపీఎం బాలకృష్ణ, పాల్గొన్నారు.

కంది(సంగారెడ్డి): కంటివెలుగు విజయవంతం చేయాలని జిల్లా పోగ్రాం అధికారి మనోహర్ రెడ్డి సూచించారు. కందిలో కంటివెలుగు నిర్వహణ కోసం పశువైద్యశాలభవనం తోపాటు ఎంపీడీఓ కార్యాలయ భవనాన్ని పరిశీలించారు. స్పెషల్ ఆఫీసర్ తుమ్మ ప్రసాద్, ఎంపీడీఓ విశ్వప్రసాద్, ఎంపీఓ మహేందర్ రెడ్డి, వైద్యులు, ఉషారాణి, ఇర్ఫాన్ సిద్దిఖీ, హెచ్ ఈఓ సనాయుల్లా, సర్పంచ్ విమలా వీరేశం, ఈఓ విద్యాధర్ గౌడ్ పాల్గొన్నారు.

సదాశివపేట(సంగారెడ్డి): కంటి వెలుగును ప్రజలందరూ సద్వినియోగించుకోవాలని కౌన్సిలర్ గుండు రవి పేర్కొన్నారు. మంగళవారం 26వ వార్డులో ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు.



జిన్నారంలో అవగాహన కల్పిస్తున్న రోజారాణి



రాయికోడ్‌లో పాల్గొన్న సిబ్బంది



నారాయణఖేడ్: హాజరైన అధికారులు

ముగిసిన మత్స్యకారుల శిక్షణ



మత్స్యకారులతో జెడ్పీటీసీ తదితరులు

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల గ్రామంలో నూతన మత్స్య సహకార సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారం రోజుల నుంచి మత్స్య కారులకు శిక్షణ ఇస్తున్నారు. మంగళవారం ముగింపు కార్యక్రమానికి జెడ్పీటీసీ సభ్యుడు కుమార్‌గౌడ్‌తో పాటు మత్స్య శాఖ అధికారులు పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన మత్స్యకారులకు తగిన గుర్తింపు ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

నల్లపోచమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

నర్సాపూర్: నర్సాపూర్‌లోని శ్రీ శీతలమాత(నల్లపోచమ్మ) దేవాలయ 7వ వార్షికోత్సవానికి ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయ ఉత్సవాలు ఈనెల 18 నుంచి రెండు రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు దండు దశరథ, రమణరావు, గోవర్దన్‌రెడ్డి, జగదీశ్వర్, శ్రీనివాస్‌రావు తదితరులు చెప్పారు. ఈనెల 18న ఆలయంలో లక్ష పుష్పార్చన, అమ్మవారి ఊరేగింపు తదితర కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. ఈనెల 19న చండీ యాగం, అమ్మవారికి సామూహిక బోనాలు సమర్పణ తదితర పూజా కార్యక్రమాలు ఉంటాయని వారు వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

సమస్యల పరిష్కారానికి కృషి

యూనియన్ అధ్యక్షుడు గడిల శ్రీకాంత్ గౌడ్



నూతన వేతన ఒప్పంద పత్రాలతో శ్రీకాంత్ గౌడ్, పరిశ్రమ యాజమాన్యం

పటాన్‌చెరు టౌన్: కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పీఈటీఈ పరిశ్రమ యూనియన్ అధ్యక్షుడు, ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడిల శ్రీకాంత్ గౌడ్ అన్నారు. పాశంమైలారం పారిశ్రామిక వాడలోని పీఈటీఈ (హామండ్ పవర్ సొల్యూషన్) పరిశ్రమలో కార్మికులకు నూతన ఒప్పందాన్ని, పరిశ్రమ యాజమాన్యంతో ఆయన చర్చించారు. నూతన వేతన ఒప్పందం ప్రకారం రూ.11,652/-లు కుదిర్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ శైలేందర్ సింగ్, హెచ్.ఆర్ ముత్యాలు, నరసింహ, శేఖర్, జనరల్ మేనేజర్ రాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింలు, ప్రధాన కార్యదర్శి శివకుమార్, యూనియన్ సభ్యులు రవి, విఎస్ కుమార్, సిహెచ్ శ్రీనివాస్, మాధవ చారి, ఆంజనేయులు, రమేష్, అనిల్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఉర్సు ఏర్పాట్ల పరిశీలన

పటాన్‌చెరు టౌన్: ఫిబ్రవరి 2, 3తేదీల్లో జరగబోయే ఉర్సు కోసం మంగళవారం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పలు ఏర్పాట్ల పరిశీలన నిమిత్తం హజ్రత్ సయ్యద్ నిజాముద్దీన్ షహీద్ దర్గాలో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..దర్గాలో లైటింగ్‌తో పాటు పారిశుధ్య పనులు, ఇతర పనులు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అఫ్జల్, పట్టణ మైనారిటీ ప్రెసిడెంట్ లియాకత్ అలీ, హజ్రత్ నిజాముద్దీన్ దర్గా అధ్యక్షులు వాజిద్ అలీ, నాయకులు హమీద్, మైనారిటీ ప్రెసిడెంట్ అజ్మత్ ఖురేషి, ఏఎంసీ డైరెక్టర్ అతిక్, అజ్మత్ యూత్ వైస్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.



దర్గాలో ముస్లీం నాయకులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ కుమార్ యదవ్

ఆకుకూరలతో రక్త హీనత దూరం

శివ్వంపేట(నర్సాపూర్): మహిళలు రక్తహీనత నివారణకు ప్రతీరోజు ఆహారంలో ఆకుకూరలు అధికంగా తీసుకోవాలని ఐసీడీఎస్ శివ్వంపేట సెక్టార్ సూపర్‌వైజర్ సంతోష తెలిపారు. మంగళవారం మండలంలోని మాల్యతండా, రెడ్యతండా అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో పిల్లలు, తల్లుల హాజరు, స్టాక్ రికార్డులను పరిశీలించారు. అనంతరం మాల్యతండాలో గృహసందర్శణ నిర్వహించి, గర్భిణులు, బాలింతల ఇంటికి వెళ్లి ఆరోగ్య విషయాలు తెలిపారు. అలాగే మండలంలోని రెడ్యాతండా, మాల్య తండా అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళలు రక్తహీనతను నివారించేందుకు ఆకుకూరలు మునగాకు, పాలకూర, బచ్చలి, ఇతర ఆకుకూరలు అధికంగా తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పిల్లలకు ముర్రుపాలు తాగించాలన్నారు. ముర్రుపాలలో పోషకాలు అధికంగా ఉంటాయని, నవజాత శిశువులకు పాలు ఇచ్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో కిచన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రేన, రేణుక పాల్గొన్నారు.



సూచనలు చేస్తున్న సూపర్‌వైజర్ సంతోష

'ఉచిత వైద్య సేవలు అందించాలి'



మాట్లాడుతున్న విశ్రాంత ఉద్యోగులు

శివ్వంపేట(నర్సాపూర్): ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగులకు అన్ని ఈహెచ్ఎస్ ఆస్పత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు అందించాలని మండల ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పిట్ల శంకరయ్య అన్నారు. మండల పరిధిలోని దొంతి గ్రామానికి చెందిన విశ్రాంతి ఉద్యోగి లింగోజి అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన కరువు భత్యం వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

మొక్కజొన్న పంట పరిశీలన

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని వెంకటాపూర్(ఆ) గ్రామంలో మంగళవారం వరి మాగానుల్లో సాగు చేసిన జీరో టిల్లేజ్ మొక్కజొన్న పంటను మండల వ్యవసాయ అధికారి సతీశ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరి మాగానుల్లో మొక్కజొన్న పంటను నవంబర్, డిసెంబర్ నెలలో వరి కోతల అనంతరం ఒక తేలిక పాటి తడి ఇచ్చి మొక్కజొన్న పంటను తాడును ఉపయోగించి 60×20సెంటీమీటర్ దూరంతో విత్తుకోవాలని తెలిపారు. ఈ విధంగా విత్తుకోవడం వలన దుక్కి దున్నే, కూలీల ఖర్చులు తగ్గుతాయని తక్కువ నీటితో ఎక్కువ పంటను సాగు చేయవచ్చని, తక్కువ సమయంలో అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. అలాగే మిగిలిపోయిన వరిగడ్డి కూడా నేలలో కలిసి నేలలో సేంద్రియ పదార్థం పెంపొందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనిల్ కుమార్, ఏఈఓ శ్రీలత,, రైతులు దయాకర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



పంటను పరిశీలిస్తున్న ఎఓ సతీశ్

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గంలో చోటు



కంబపురం అశోక్



కాశీనాథ్ జాదవ్

నారాయణఖేడ్: టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గంలో ఖేడ్ మండలానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులకు చోటు దక్కింది. రాష్ట్ర 5వ మహాసభలు 13, 14తేదీల్లో రంగారెడ్డి జిల్లా మన్నగూడలో జరిగాయి. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా కంబపురం అశోక్, హుక్రాన(జి) ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కాశీనాథ్ జాదవ్ ఎన్నికయ్యారు. ఖేడ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరిసింగ్, రాజు హర్షం వ్యక్తం చేస్తూ ఎన్నికైన వారి అభినందించారు.

శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలో ఎమ్మెల్యే



జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ రెడ్డి

హత్నూర(సంగారెడ్డి): హత్నూర మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. కేక్ కట్ చేశారు. అనంతరం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. చీక్ మద్దూర్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నర్సింలు, యువత అధ్యక్షుడు కిషోర్, దౌల్తాబాద్ పట్టణ అధ్యక్షుడు అజ్మతాళి, సాయి, రఫీక్ పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యను పరిష్కరిస్తా

రామచంద్రాపురం(పటాన్ చెరు): రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ అన్నారు. మంగళవారం కాకతీయ నగర్‌లో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు విద్యుత్ సమస్యలను ఆమె దృష్టికి తీసుకొచ్చారు. విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో ఇంట్లో విలువైన పరికరాలు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఆమె సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, కాలనీవాసులు ప్రభాకర్ రెడ్డి, నాయకులు మల్లేష్‌లు పాల్గొన్నారు.

నేడు యూత్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహిస్తున్నట్లు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉదయ్ కుమార్ తెలిపారు. ఈ సమావేశానికి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోతరాజ్ రమణ హాజరుకానున్నట్లు తెలిపారు. మండలంలోని యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో సమావేశానికి హాజరుకావాలని కోరారు.

కేలండర్ ఆవిష్కరణ

సదాశివపేట(సంగారెడ్డి): పట్టణ ప్రింట్ మీడియా అసోసియేషన్ నూతన సంవత్సర కేలండర్‌ను హ్యాండూల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ మంగళవారం ఆయన స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు చీలమల్లన్న, పెద్దగొల్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, కౌన్సిలర్ ఆకుల శివకుమార్, కొండాపూర్ మాజీ ఎంపీపీ విఠల్, పట్టణ ప్రింట్ మీడియా అసోషియేషన్ అధ్యక్షులు నల్లోల్ల వెంకటేశం గౌడ్, ఉపాధ్యక్షుడు బషీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి నాయికోటి విశ్వనాథం, సహాయ కార్యదర్శి నెల్లి శ్రీనివాస్, కోశాధికారి ఒగ్గు గణేష్, కార్యవర్గ సభ్యులు పి, శ్రీశైలం, బత్తిని శేఖర్, మన్సూర్ అహ్మద్, దేశెల్లి మల్లేశం, ఉమర్ పారుక్, వడ్ల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



కేలండర్ ఆవిష్కరిస్తున్న చింతా ప్రభాకర్, ప్రింట్ మీడియా అసోషియేషన్ సభ్యులు

రద్దీకి అనుకూలంగా అదనపు బస్సులు



ఖేడ్ రాజీవ్‌చౌక్ వద్ద పర్యవేక్షిస్తున్న డీఎం మల్లేశయ్య

నారాయణఖేడ్: పట్టణంలోని రాజీవ్‌చౌక్ మంగళవారం ప్రయాణికులతో కిటకిటలాడింది. ఖేడ్ నియోజకవర్గానికి సంబంధించి హైదరాబాద్‌తోపాటు చుట్టుపక్కల ప్రాంతాలకు ఉపాధికోసం వలసవెళ్ళిన వారు, విద్యార్థులతో కలిపి దాదాపు 60వేలకుపైగా ఉంటారు. విద్యాసంస్థలాకు సెలవులు ముగుస్తుండడంతో అత్యధికులు తమతమ గ్రామాలకు చేరుకుంటున్నారు. లింగంపల్లి, సికింద్రాబాద్, హైదరాబాద్ లకు ప్రతీ 15 నిమిషాలకో రెగ్యూలర్‌బస్సు, ప్రత్యేక బస్సులు కూడా నడిపారు. డీఎం మల్లేశయ్య, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్‌కుమార్, మెకానికల్ ఇంజనీర్ ధనుంజయ్, పీఆర్వో పాండు, సిబ్బంది మల్లికార్జున్, శరణయ్యస్వామి, శంకర్, ప్రేమ్‌సింగ్ రాజీవ్‌చౌక్‌తోపాటు హైదరబాద్ రూట్‌లో నిజాంపేట్, పెద్ద శంకరంపేట్, బొడ్మట్‌పల్లి, జోగిపేట, సంగారెడ్డి, పటాన్‌చెరు వరకు ట్రాఫిక్‌ను పర్యవేక్షిస్తున్నారు.

శ్మశానవాటికను ఆక్రమించి క్రీడా ప్రాంగణం ఏర్పాటు

నర్సాపూర్‌రూరల్: దళితుల శ్మశాన వాటికను ఆక్రమించి, క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసిన సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని మండలంలోని సీతారాంపూర్ గ్రామ దళితులు డిమాండ్ చేశారు. మంగళవారం నర్సాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు గ్రామ దళితులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మా తాత ముత్తాతల కాలం నుంచి నిర్వహిస్తున్న ఎస్సీ మాల కులస్తుల శ్మశాన వాటికను ఆక్రమించి, అందులో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. గ్రామ సర్పంచ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. తహసీల్దార్, ఎంపీడీఓలతో పాటు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు దళితులు చెప్పారు.

ఖమ్మం సభకు తరలిన బీఆర్ఎస్ నాయకులు

మునిపల్లి(అందోల్): మండలంలోని ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు 18న నిర్వహించే భారీ బహిరంగ సభకు తరలి వెళ్లారు. మంగళవారం మండలంలోని బుస్సారెడ్డిపల్లి, ఖమ్మంపల్లి ప్రజా ప్రతినిధులతో పాటు పార్టీ నాయకులు వెళ్లారు. ఈ కార్యక్రమంలో చీలపల్లి సర్పంచ్ వీరన్న, బీఆర్ఎస్ నాయకులు సాయికుమార్‌తో పాటు తదితరులు వెళ్లారు.

జహీరాబాద్: బీఆర్ఎస్ నిర్వహించతలపెట్టిన సభకు జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ తరలి వెళ్లారు. మంగళవారం తన కార్యాలయం నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి బయలు దేరారు. సభను విజయవంతం చేసేందుకు గాను ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు పార్టీ శ్రేణులు స్వచ్ఛందంగా తరలివెళుతున్నారన్నారు. సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, మొగుడంపల్లి జడ్పీటీసీ అరుణ విజయ్‌మోహన్‌రెడ్డిలతో పాటు గోవర్ధన్‌రెడ్డి, రవికిరణ్, ప్రమోద్, ఈశ్వర్‌రెడ్డి, అనంత్, నవీన్‌కుమార్‌లు ఎంపీతో పాటు తరలివెళ్లారు.

జహీరాబాద్: బీఆర్ఎస్ నిర్వహించనున్న సభకు భారీగా తరలివెళ్లాలని డీఆర్‌యూసీసీ సభ్యుడు షేక్ ఫరీద్ అన్నారు. బుధవారం జహీరాబాద్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఖమ్మంలో 18న బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, జాతీయ స్థాయి రాజకీయ నేతలు హాజరవుతున్నారన్నారు. జాతీయ సమైక్యతను చాటి చెప్పేందుకు ఇది ఒక ముఖ్య అవకాశంగా పేర్కొన్నారు.



సభకు తరలివెళుతున్న ఎంపీ బీబీ పాటిల్